అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బండారి

కుషాయిగూడ ముదిరాజ్ సంక్షేమ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, డిసెంబర్ 24 : అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్, కుషాయిగూడ ముదిరాజ్ సంక్షేమ సంఘం రూపొందించిన నూతన సంవత్స ర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తా మని, ముఖ్యంగా గత ఎన్నికల్లో సంక్షేమ సంఘం నాయకులు మద్దతు ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ముదిరాజ్ సంక్షే మ సంఘానికి కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం స్థలం కేటా యించేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు భవన నిర్మాణా నికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ముది రాజ్ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగరాజు, గడ్డల పాండు, సభ్యులు బండి నర్సింగ్‌రావు, అమ ర్‌నాథ్, శ్యామ్‌రావు, జక్కుల ప్రేమ్, కొల్కూరి శ్రీకాంత్, చాగం టి రవి, జక్కుల కావ్య, కొలిపాక కనకయ్య, రెడ్డబోయిన రాజు, సారా ప్రశాంత్, పిట్టల భరత్, కూర యాదగిరి, చింతల శేఖర్, సలోని, వెంకటేశ్, సాయికిరణ్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మచ్చబొల్లారం డివిజన్, సాయినగర్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 24: ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్,సాయినగర్ కాలనీలో ఎమ్మెల్యే పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మురుగునీటి పారుదల సరిగ్గా లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి నివేదిక లను ప్రభుత్వానికి సమర్పించి..నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామ అన్నారు. కొత్త చెరువులో గుర్రపు డెక్క ఉండటంతో దోమల బెడద ఎక్కువగా ఉందని, ఎంటమాలజీ సిబ్బందితో డ్రోన్ సహాయంతో దోమల నిర్మూ లనకు రసాయనాలను చల్లిస్తామని అన్నారు. రోడ్లు గుంతలు పడడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. కార్యక్ర మంలో పరమేశ్, డోలి రమేశ్, పవన్, జ్ఞానేశ్వర్, బాలరాజు, లక్ష్మారెడ్డి, కృష్ణ, బషీర్, హరిత ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

ఆనంద్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత

రామంతాపూర్, డిసెంబర్ 24 : చిలుకానగర్ డివిజన్, ఆనంద్న గర్ కాలనీలో రూ.19 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని అన్ని కాలనీల్లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్ని కల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తున్నా మన్నారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ కేదార్, నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి, జగన్, బాలు, శ్యామ్, కాలనీ అధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, రఘుపతిగౌడ్, సుదర్శన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గేమ్స్ ఫెడరేషన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గిరి క్రిష

తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన క్రిషను అభి నందిస్తున్న శిక్షణ మాస్టర్స్

రామంతాపూర్, డిసెంబర్ 2థ : తాండూర్‌లో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ చాంపియన్ షిప్ విభాగంలో హబ్సి గూడకు చెందిన కేడీఆర్ బ్లిటజ్ తైక్వాండో అకాడమీ స్టూడెంట్ గిరి క్రిష గోల్డ్ మెడల్ సాధించి.. నేషనల్ లెవల్‌కు సెలక్షన్ అయింది. సీనియర్ మాస్టర్ దయాకర్, హేమంత్ మాస్టర్స్ సురేశ్ ఉదయ్ శిక్షణ ఇవ్వడం తోనే తాను విజయం సాధించానని క్రిష స్పష్టం చేసింది.

జనవిజ్ఞాన వేదిక ఉచిత వైద్య శిబిరం

చర్లపల్లి, డిసెంబర్ 24 : జిల్లా వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని మేడ్చల్-మ ల్కాజిగిరి జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు నాగరాజు అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం చర్లపల్లి డివిజన్, చక్రీపురంలోని చక్రీ విద్యానికేతన్ స్కూల్‌లో జనవిజ్ఞా న వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజ లకు వైద్య సేవలు అందించి.. మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు విద్యాసాగర్, జయరాజ్, మనోహర్, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు జీకే రెడ్డి, జేవీవీ నాయుడు, సోమయ్యచారి, శేషు, వెంకట రమణ, వెంకటరామయ్య, నాగేశ్వర్ రావు, జెన్నీషా, శివశంకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ప్రభాకర్, శివప్రసాద్, ఎంఎల్ చౌదరి, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ లకు స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వడం అభినందనీయం

స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, డిసెంబర్ 24: మహిళలు ఉపాధి శిక్ష ణలు పొంది.. తద్వారా వారు స్వయం ఉపాధి పొందే అవకాశాలను మెరుగుపర్చుకోవడం అభి నందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ , సాయిరాంనగర్‌లో రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజే శారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మా ట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి శిక్షణ పొంది ఆర్థిక స్వావలంబన సాధించాలని అన్నా రు. కార్యక్రమంలో రైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులు అమరేందర్‌గౌడ్, నరేశ్‌కుమార్, సాయి రాంనగర్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి కమాన్ ప్రారంభం..

రామంతాపూర్, డిసెంబర్ 24 : ఉప్పల్ గణేశ్‌నగర్ కాలనీ రోడ్డు -3లో ఉన్న స్వయంభూ ఆంజ నేయస్వామి దేవాలయం ప్రాంగణం కమాన్‌ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వేముల వెంకట్‌రెడ్డి, పిల్లి నాగరాజు, రాజ్ కుమార్, దేవాలయ ట్రస్టు చైర్మన్ కొండ్రు హనుమంత్, సురవి, సత్యపాల్‌రెడ్డి, రమేశ్, పుల్లారెడ్డి, చొక్కాచారి, గణేశ్, శేఖర్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీకి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. కార్పొరేటర్ ప్రభుదాస్, నేతలు జంపాల్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యు లు పాల్గొన్నారు. – మల్లాపూర్

సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన పెరియార్

చర్లపల్లి, డిసెంబర్ 24 : ఏఎస్‌రావునగర్ డివిజన్, కమలానగర్‌లో తెలంగాణ ప్రజా సాం స్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ కార్యాలయంలో ఆదివారం సామాజిక ఉద్యమనేత పెరియార్ రా మస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం 'సామాజిక న్యాయం-రాజ్యాంగం' అంశంపై సదస్సు నిర్వహించారు. భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో గ్రూప్ బాధితుడు గోవిం ద్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు కర్రె మల్లేశం, వనతిలు హాజరై పెరియార్ రామస్వా మి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ.. సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పెరియార్ పోరాటాలు చేశారని, బాల్య వివాహా లకు వ్యతిరేకంగా పనిచేయడంతోపాటు వితం తు వివాహాలకు కృషి చేశారన్నారు. అనంతరం ప్ర జాతంత్ర ఉద్యమ నాయకులు, గ్రూప్ ప్రతి నిధులు నాగయ్య, కోమటి రవి, గొడుగు యాద గిరిరావు, రషీద్, శ్రీనివాస్, ప్రసాద్‌బాబులు ప్రసంగించారు. కార్యక్రమంలో కేంద్రం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు సంపత్, సోమయ్య, శ్రావణ్, కుమార్, వనీత, శారద, ప్రభాకర్, శ్రీమన్నారా యణ, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, కన్నెగంటి గోపి, సిద్ధార్థ్ , తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం చేసి ప్రాణాలను కాపాడుదాం..

మల్కాజిగిరి బాలికల స్కూల్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తం ఇస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, డిసెంబర్ 24 : రక్త దానంచేసి ప్రాణాలను కాపాడు దామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని బాలికల స్కూల్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ.. ప్రమాదంలో గాయపడినవారు, అత్యవసర ఆపరేషన్‌లు చేసు కుంటున్నవారి ప్రాణాలను కాపాడడానికి రక్తం అవసరం ఉంటుందని అన్నారు. రక్తం అందుబాటులో లేకపోతే మరణించే అవకాశం ఉందని అన్నారు. అత్యవసరంగా దాతలు ఇచ్చిన రక్తాన్ని ఎక్కించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సరిత, శివ నాం, శ్యామల, రాజు, సుభాశ్, చంటి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత తో మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక భావంతో మానసిక ప్రశాం తత లభిస్తుందని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం గౌతంనగర్ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో మేకల రాముయాదవ్, బీఆర్ఎస్ నేతలు, మిర్జాల్‌గూడ శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు. – నేరేడ్‌మెట్, డిసెంబర్ 24

ఘనంగా హన్మత్ వ్రతం

మార్గశిర మాసం శుద్ధ త్రయోదశిని పుర స్కరించుకుని ఆదివా రం ఆనంద్‌బాగ్ చౌర స్తాలోని శ్రీలక్ష్మి వేంకటే శ్వరస్వామి దేవాల యంలో సంకట విమో చన ఆంజనేయస్వామికి హన్మత్‌వ్రతం నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, సింధూర పూజ, విశేష వస్త్ర, పుష్ప అలంకరణను ఆలయ అర్చకులు తులసీ వెంకట రమ ణాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చ కులు ముడుంబై వెంకట రమణాచార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధా కర్ తదితరులు పాల్గొన్నారు. – నేరేడ్‌మెట్, డిసెంబర్ 24